నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 28 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 28, 2023
HYDERABAD
పేజీలు : 8
PAGES

## 9 నెలల చిన్నారికి కరోనా



సిటీబ్యూరో, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : నిలోఫర్‌లో మరో చిన్నారికి కరోనా పాజిటివ్ నిర్ధారణ జరిగింది. జలుబు, దగ్గు, జ్వరం తదితర సమస్యలతో దవాఖానలో చేరిన మొత్తం 17 మంది చిన్నారులకు కరోనా పరీక్షలు నిర్వహించారు. అందులో చౌటుప్పల్‌కు చెందిన 9 నెలల చిన్నారికి కరోనా పాజిటివ్ ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని నిలోఫర్ దవాఖాన సూపరింటెండెంట్ డా.ఉషా రాణి వెల్లడించారు. చిన్నారి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉండడంతో డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు నిలోఫర్‌లో నమోదైన కరోనా కేసుల సంఖ్య 4కు చేరింది.

## డైలమాలో గ్రేటర్ కాంగ్రెస్

మంత్రివర్గంలో ఖరారు కాని గ్రేటర్ కోటా

ముంచుకొస్తున్న లోక్‌సభ ఎన్నికలు

అటు ఎమ్మెల్సీ...
ఇటు ఎంపీ సీటు..

తేల్చుకోలేక కాంగ్రెస్ నాయకుల పాట్లు



4

# ప్రజాపాలనకు సిద్ధం

### నేటి నుంచి 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ

### 150 వార్డులలో 600 సెంటర్ల ఏర్పాటు

సిటీబ్యూరో, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ప్రజా పాలనకు గ్రేటర్ సిద్ధమైంది. గురువారం నుంచి జనవరి 6 వరకు (డిసెంబర్ 31, జనవరి 1 మినహా) గ్రేటర్‌లో 150 వార్డులలో 600 సెంటర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రతి వార్డులో నాలుగు ముఖ్య ప్రాంతాలను ఎంపిక చేసి నాలుగు టీంలను ఏర్పాటు చేశారు. టీం లీడర్‌తో కలిసి మొత్తం 8 మంది ఉంటారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు షిఫ్టుల వారీగా దరఖాస్తులను స్వీకరించనున్నారు. మొత్తం 4800 మంది ప్రజాపాలన విధుల్లో పాల్గొంటుండగా..దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. స్వయం సహాయక బృందాలతో దరఖాస్తు ఫారాలను అందజేసి, దరఖాస్తులు సమర్పించిన అనంతరం దరఖాస్తుదారుడికి రసీదును ఇవ్వనున్నారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, మహిళలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు నోడల్ ఆఫీసర్లుగా సీనియర్ ఐఏఎస్ అధికారులు ఈ. శ్రీధర్, కె. నిర్మలను నియమించారు. ప్రజా పాలన మొదటి రోజు కార్యక్రమాన్ని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బంజారాహిల్స్ డివిజన్‌లో ప్రారంభించనున్నారు.



నగరంలో ప్రజాపాలన దరఖాస్తులను పంపిణీ చేస్తున్న స్వయం సహాయక బృందాల మహిళలు

### జోన్ల వారీగా పర్యవేక్షణ అధికారులు వీరే

| ఐఏఎస్ అధికారులు | కేటాయించిన జోన్ |
|---|---|
| డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ | ఎల్బీనగర్ |
| ఈ.శ్రీధర్ | చార్మినార్ |
| అలుగు వర్షిణీ వీఎస్ | కూకట్‌పల్లి |
| బి.విజేంద్ర | శేరిలింగంపల్లి |
| అమ్రపాలి | సికింద్రాబాద్ |
| ఎస్.కృష్ణ ఆదిత్య | ఖైరతాబాద్ |





టీపీటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న హైదరాబాద్ జిల్లా నాయకులు పోలె నిరంజన్, దాసు, చంద్రమౌళి తదితరులు

## ఆటో డ్రైవర్లకు జీవనభృతి ఇవ్వండి

### కలెక్టరేట్ అధికారులకు టీపీటీయూ వినతిపత్రాలు

సిటీబ్యూరో, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని బుధవారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టరేట్లలో అధికారులకు టీపీటీయూ ఆటో యూనియన్ నాయకులు వినతి పత్రాలు అందించారు. ఒకటో తారీఖు వస్తుందంటే భయమేస్తుందని.. ఇంటి అద్దెలు, ఆటోల ఈఎంఐలు ఎలా చెల్లించాలో తెలియడం లేదని ఆటో డ్రైవర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సత్వరమే ప్రభుత్వం స్పందించి తమకు నెలకు రూ.15వేలు జీవనభృతిని చెల్లించాలని తెలంగాణ ఆటో మోటర్స్ అండ్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పోలె నిరంజన్ అన్నారు.

## ఈ ఇంటినుంచి ఇవి ఎత్తుకెళ్తున్నా

చోరీ చేసి.. ఆ వివరాలన్నీ
కాగితంలో రాసి.. అక్కడే ఉంచి..

వంద దొంగతనాలు తన ఖాతాలో.. 2

ఓయూ పోలీసుల అదుపులో గజదొంగ

## 50 వేలకు మించి మోసపోతే..

# సైబర్ క్రైమ్‌లో ఎఫ్‌ఐఆర్

50వేల లోపు అయితే స్థానిక పోలీస్‌స్టేషన్‌లోనే ఫిర్యాదు

ఆన్‌లైన్ మోసాలపై సైబరాబాద్ సీపీ మహంతి

సిటీబ్యూరో, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్ ద్వారాగాని లేదా ఇతర సైబర్ మోసాల ద్వారా గాని రూ.50వేలకు పైగా పోగొట్టుకున్నారా.. అయితే మీరు నేరుగా సైబర్‌క్రైమ్ ఠాణాలోనే ఫిర్యాదు చేయవచ్చు. అక్కడే ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తారు. రూ.50వేల లోపు పోగొట్టుకుంటే స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. అక్కడే కేసు నమోదు చేస్తారు. గతంలో ఈ పరిధి రూ.లక్షా 50వేలు ఉండేది. పెరుగుతున్న ఆర్థిక సైబర్ నేరాలను దృష్టిలో పెట్టుకుని బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నిబంధనలను మార్చుతున్నట్లు సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి వెల్లడించారు. సైబర్‌క్రైమ్ స్టేషన్‌లో సంబంధిత సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి కేసును దర్యాప్తు చేస్తారని చెప్పారు. సైబర్‌క్రైమ్‌కు సంబంధించిన ఇతర ఫిర్యాదులను స్థానిక పోలీసు స్టేషన్‌లలోనే దరఖాస్తు చేయాలని సూచించారు.



## 31 రాత్రి ఫ్లైవోవర్ల మూసివేత

ఓఆర్ఆర్, పీవీ ఎక్స్‌ప్రెస్ హైవేపై ఎయిర్‌పోర్ట్ వాహనాలకే ఎంట్రీ

క్యాబ్ డ్రైవర్లు రైడ్ నిరాకరిస్తే రూ.500 జరిమాన

మందు తాగి వాహనం నడిపితే బార్, పబ్ నిర్వాహకులదే బాధ్యత

3

## రాచకొండ నం.1

### సీపీ సుధీర్‌బాబు

రాచకొండ కమిషనరేట్ 2023 వార్షిక నివేదికను బుధవారం నాగోల్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు విడుదల చేశారు. కేసుల నమోదు సంఖ్య పెరిగినా, నేరస్తులకు శిక్షలు వేయించడంలో తెలంగాణలోనే మొదటి స్థానంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఉందని, ఇది వరుసగా ఐదో సంవత్సరమని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు.

- సిటీబ్యూరో, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ)

2

